మనం
కడప | అన్నమయ్య



## ముస్సిపల్ ఆఫీసులో ఎమ్మెల్యే

### వరద.. సందడి.. హడావిడి వద్దు..

### మీ పని మీరు చేసుకోండి..

ప్రొద్దుటూరు మార్చి 31 మనం న్యూస్:
పొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం అరుదైన దృశ్యం చోటుచేసుకుంది. మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తన ఛాంబర్‌ను పరిశీలించేందుకు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది, అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమై ఆయనకు స్వాగతం పలికేందుకు, ప్రోటోకాల్ ఏర్పాట్లు చేసేందుకు హడావిడి చేయడం ప్రారంభించారు.

**సామాన్యుడిలా కలియతిరిగిన ఎమ్మెల్యే**

సిబ్బంది పడుతున్న ఆరాటాన్ని గమనించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, వెంటనే వారిని వారించారు..నేను వచ్చానని మీరు కంగారు పడకండి.. నా కోసం పనులు ఆపుకోవద్దు. మీ విధులకు ఆటంకం కలగకుండా మీ పని మీరు చేసుకోండి.. అంటూ సున్నితంగా సూచించారు. ప్రజాప్రతినిధి వస్తే పనులు మానేసి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఆయన చెప్పడంతో సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

**కార్యకర్తలతో ఆత్మీయ ముచ్చట్లు**

ఛాంబర్ పనులను పర్యవేక్షించిన అనంతరం, ఎమ్మెల్యే మున్సిపల్ ఆవరణంలోని ఖాళీ ప్రదేశానికి చేరుకున్నారు. అక్కడ చెట్ల నీడన వీస్తున్న చల్లని గాలిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్థానికులతో కలిసి సాధారణ వ్యక్తిలా కూర్చున్నారు. దాదాపు గంటకు పైగా అందరితో కలిసి సరదాగా ముచ్చటిస్తూ, నియోజకవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.
ఎమ్మెల్యేలో ఉన్న ఈ సామాన్యతను చూసి అటు మున్సిపల్ సిబ్బంది, ఇటు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఆడంబరాలకు పోకుండా అందరితో కలిసిపోవడం చర్చనీయాంశంగా మారింది..

# మోహిని అలంకారంలో పల్లకిపై విహరించిన కోదండరాముడు



ఒంటిమిట్ట మార్చి 31(మనం న్యూస్) ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం ఉదయం స్వామివారు మోహిని అలంకారంలో పల్లకిపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు ఈ వాహనసేవ భక్తి భావంతో వైభవంగా జరిగింది. భజన బృందాల హారతులు, కోలాటాల మధ్య స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించారు. భక్తులు అడు గడుగునా కర్పూర నీరాజనాలు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. మోహిని అవతార వృత్తాంతం భాగవతంలో ఎంతో రమణీయంగా వర్ణించబడింది. సురాసురులు అమృతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారు. చివరికి అమృతం లభించినప్పుడు దానిని పంచుకునే విషయంలో కలహం చెలరేగుతుంది. ఆ కలహాన్ని నివారించి అసురులను మోహింపజేసి దేవతలకు అమృతాన్ని అందించేందుకు శ్రీహరి మోహిని రూపంలో అవతరించారు. తన భక్తులు కానివారు మాయకు లోనవుతారని, భక్తులు మాత్రం ఆ మాయను సులభంగా అధిగమించగలరని ఈ మోహిని రూపం ద్వారా స్వామివారు సూచిస్తున్నారని పురాణాలు తెలియ జేస్తున్నాయి. వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీటితో సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు.





## ఒంటిమిట్టలో గరుడ వాహనంపై విహరించిన శ్రీ కోదండ రామయ్య





ఒంటిమిట్ట మార్చి 31(మనం న్యూస్): ఒంటిమిట్ట శ్రీరామ నవమి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 27నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా 5వరోజు రాత్రి గరుడ సేవ ఘనంగా జరిగింది.శ్రీ సీతా రామలక్ష్మణ స్వామి వారు గరుడ వాహనంపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. మాడ వీధులు, పురవీదుల్లో స్వామి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలు, కేరళ కళాకారుల వాయిద్యాలు, మహిళల కోలాటాల నడుమ స్వామివారి గ్రామోత్స వం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.అడుగడుగున సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయి. భక్తి శ్రద్ధలతో భక్తులు స్వామి వారిని దర్శించి కాయకర్పూరం సమర్పించనున్నారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# కళ్యాణోత్సవానికి ఏర్పాట్ల పరిశీలించిన కలెక్టర్

ఒంటిమిట్ట మార్చి 31(మనం న్యూస్)
ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 01 తేదీన టిటీడీ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అత్యంత వైభవంగా ఏర్పాట్లు పూర్తి

కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,టిటిడి జేఈవో వీరబ్రహ్మం, కర్నూల్ రేంజి డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ షెల్కే నచ్చికేత్ విశ్వనాథ్, కడప జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, తదితర జిల్లా అధికారులు, టిటిడి ఉన్నతాధికారులు తదితరులు.

శ్రీ కోదండరామ స్వామి కళ్యాణ మహోత్సవంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న సందర్భంగా కళ్యాణ వేదిక ప్రాంగణం చుట్టూ అత్యంత భారీ భద్రత ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించారు.

ఏర్పాట్లలో భాగంగా కళ్యాణ వేదికకు అతి సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ ను అలాగే కళ్యాణ వేదిక ప్రాంగణంలో ఉన్న కంట్రోల్ రూమ్ పాయింట్లు, ఉన్నత అధికారుల విడిది గృహాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలునిచ్చారు.

కళ్యాణ వేదిక పైన అలంకరణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్లు క్షుణ్ణంగా పరిశీలించి టిటిడి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.



కళ్యాణ వేదిక ప్రాంగణం లో లక్షలాది మంది భక్తులకు ప్రత్యక్షంగా మహోత్సవాన్ని వీక్షించేందుకు అనువుగా ఏర్పాటు చేసిన గ్యాలరీ లను పరిశీలించారు.

విద్యుత్ దీపాలంకరణ, ఎలక్ట్రిసిటీ సదుపాయం, భక్తులకు కనీస వసతి సదుపాయాలు వంటి వాటిపైఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఎమర్జెన్సీ సర్వీసులు భక్తులకు అన్నప్రసాద ఏర్పాట్లు, మంచి నీటి సదుపాయాలు, ప్రసాదాల తయారీ కేంద్రాలు, మెడికల్ ఎమర్జెన్సీ సర్వీసులు, భక్తులకు టాయిలెట్లు వంటి అన్ని సదుపాయాలను వేరువేరుగా జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.


కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు రవాణా సౌకర్యాల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా సంబంధిత పోలీసు యంత్రాంగం పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని సూచించారు

బుధవారం ఉదయానికి కళ్యాణ మహోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంపూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎక్కడ కూడా ఎలాంటి చిన్న పొరపాటుకు ఆస్కారం లేకుండా కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు.

# సర్పంచ్ పదవి కాలం ముగింపు నేపథ్యంలో సేవలు కొనసాగించాలి

## పుల్లంపేట ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి

పుల్లంపేట మార్చి 31 (మనం న్యూస్) పుల్లంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి జయశ్రీ ఆధ్వర్యంలో మండల ఎంపీపీ ముద్దా వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారము ఉదయం 10:30 గంటలకు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని గ్రామ సర్పంచ్ల పదవీకాలం ఏప్రిల్ 2 వతేదీన ముగియనున్నప్పటికీ ప్రజలకు సర్పంచుల అవసరం కొనసాగుతూనే ఉంటుందన్నారు ,పదవి ముగిసిన గ్రామ అభివృద్ధి ప్రజాసేవలలో ముందుండి సహకరించాలని సర్పంచులను కోరారు రాబోయే వేసవికాలంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు అలాగే అధికారులకు సూచించారు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల అవసరాలు తీర్చాలని ఆయన పేర్కొన్నారు ఇదే సందర్భంగా మండల తాసిల్దారు సమావేశా నికి హాజరు కాకపోవడాన్ని ఎంపీపీ తీవ్రంగా తప్పుపట్టారుమండలంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ బాధ్యత గల అధికారి గైర్హాజరు కావడం దురదృష్టకరమని ఆయన అన్నారు, అలాగే ఇరిగేషన్ శాఖ పనులపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. అను మతులు లేకుండా పనులను చేపట్టి ప్రభుత్వ నిధులు దుర్వి నియోగం అవుతున్నాయని ఆరోపించారు చెరువుల నుంచి అన్నది కారకంగా మట్టి



తరలింపులు జరుగుతున్నాయని దీనిపై అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సర్వసభ్య సమావేశానికి జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు వైద్య ఆరోగ్య, కుంటు వ్యాధులు త్రాగునీరు పారిశుద్ధ్య ము ,పంచాయతీరాజ్ గ్రామీణ రహదారులు ,వ్యవసా యము ఉద్యానవనం, మహిళా శిశు సంక్షేమ రక్షణ పౌష్టికాహారం, ఉపాధి హామీ, గృహనిర్మాణం, ప్రజా పంపిణీ, జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.





# ఒంటిమిట్టలో సీతారాముల కల్యాణోత్సవానికి ఏర్పాట్లు పూర్తి: టిటిడి

టీటీడీ, జిల్లా అధికారులు సమిష్టిగా విస్తృత ఏర్పాట్లు

భక్తులకు అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ

భక్తులకు తలంబ్రాలు ప్యాకెట్లు, శ్రీవారి ప్రసాదం సిద్ధం

ఒంటిమిట్ట మార్చి 31(మనం న్యూస్)

ఒంటిమిట్టలో బుధవారం సాయంత్రం 6. 30 నుండి రాత్రి 8:30 గంటల మధ్య శ్రీ సీతారామ కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

టిటిడి ఈవో శ్రీ ఎం. రవిచంద్ర ఆదేశాల మేరకు టీటీడీ ఉన్నత అధికారులు, జిల్లా అధికారులతో సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

ఏకశిలానగరంలో ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణాన్ని టిటిడి, జిల్లా యంత్రాంగం సమన్వయంతో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**ముఖ్యమంత్రివర్యులు పట్టువస్త్రాలు సమర్పణ**

శ్రీ సీతారాముల కల్యాణం సందర్భంగా ఏప్రిల్ 1న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రివర్యులు గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

ఇంజినీరింగ్:కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 121 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేలా ఏర్పాట్లు.

ప్రతి గ్యాలరీలో భక్తులకు సకాలంలో సేవలు అందేలా పారా మెడికల్ సిబ్బంది, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు.

కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం 28 కియోస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశారు.

కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు.

నడిచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 ప్రాంతాలలో ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు. ఇందులో పానకం, మజ్జిగ, చలివేంద్రం, వాటర్ కూలర్లు, పోలీస్, మెడికల్ సిబ్బంది ఏర్పాటు

శ్రీ కోదండరామస్వామి వారి ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు భక్తులు చల్లని వాతావరణంలో నడిచేందుకు వీలుగా చలువ పందిళ్లు, నీటి పిచుకారి యంత్రాలు ఏర్పాటు.

ఆలయ సమీపంలో 3 వేల మంది భక్తులు వేచి ఉండేందుకు, క్యూ లైన్లలో వెళ్ళేందుకు జర్మన్ షెడ్డు ఏర్పాటు.

శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో ఉండే భక్తులతో పాటు, కల్యాణం వీక్షించేందుకు వచ్చిన భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా 21 ఎల్ఈడీ స్క్రీన్ లు.

ఆలయం, కల్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో 38 వివిధ దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు, భక్తులు సులువుగా గుర్తించేదెలా సూచిక బోర్డులు ఏర్పాటు.

**నిఘా మరియు భద్రత:** టిటిడి విజిలెన్స్ విభాగం, అబ్జర్వేషన్ టీం, ఫైర్ సిబ్బంది 510 మంది, టిటిడి స్కౌట్స్ 200 మంది, జిల్లా పోలీస్ యంత్రాంగం 3,000 మంది సేవలు






అదేవిధంగా 235 సిసి కెమెరాలు, 12 డ్రోన్ లు, కామాన్ కమెండ్ కంట్రోల్ సెంటర్, మరో మూడు 3 సబ్ కంట్రోల్ రూమ్ ల నుండి పర్యవేక్షణ.

కళ్యాణానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం కడప వైపు 13, తిరుపతి వైపు 5 చోట్ల పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు.

దాదాపు 21 కి.మీ మేర లైటింగ్, సూచిక బోర్డులు, మొబైల్ పెట్రోలింగ్, పర్యవేక్షణ టీంలు.

**అన్నప్రసాదాలు:** బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణంలో, కల్యాణ వేదిక వద్ద నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ.

ఇందులో రుచికరమైన అన్నం, సాంబరు, రసం, మజ్జిగ, పచ్చడి, కర్రీ, బెల్లం పొంగలి అందిస్తారు.

కల్యాణాన్ని వీక్షించేందుకు గ్యాలరీలలో వేచి ఉండే భక్తులకు సాయంత్రం నుండి పులిహోర, రవ్వ కేసరి, మైసూర్ పాక్, బిస్కెట్ ప్యాకెట్, కారాసు, అరటిపండు, టిష్యూ పేపర్, ఉడెన్ స్పూన్, 3 లక్షల తాగునీరు బాటిల్స్, వాటర్ టబ్బుల ద్వారా నీటి సరఫరా, 2 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, లక్ష టెట్రా ప్యాకెట్లు

**రవాణా:** ఆర్‌టిసి ద్వారా కడప నుండి ఒంటిమిట్ట వరకు 85 బస్సులతో 425 ట్రిప్పులు, రాజంపేట నుండి ఒంటిమిట్ట వరకు 40 బస్సులతో మొత్తం 625 ట్రిప్పుల ద్వారా భక్తులకు రవాణా సౌకర్యం.

ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాల నుండి కల్యాణ వేదిక వరకు 20 బస్సులు ఏర్పాటు.

పుష్పాలంకరణలు:

– కల్యాణ వేదిక, ఆలయం, పరిసర ప్రాంతాల్లో 12 టన్నుల సాంప్రదాయ పుష్పాలు, లక్ష కట్ ఫ్లవర్స్‌తో పుష్పాలంకరణలు.

మొదటిసారి ఆలయ ప్రాంగణంలో కళాకృతులుతో సంక్షిప్త రామాయణాన్ని ఏర్పాటు చేశారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:** శ్రీ సీతా రాముల కల్యాణంలో గోవిందనామ సరళిలో శ్రీ రామనామ భజనామృతం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**వైద్యం:**13 వైద్య శిబిరాలు, 250 మంది పారామెడికల్ సిబ్బంది, 35 మంది వైద్య నిపుణులు, 8 అంబులెన్స్ లు, అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు.

**పారిశుద్ధ్యం:**

కళ్యాణ వేదిక, ఆలయ పరిసరాలలో 250 మరుగుదొడ్లు, టిటిడి, జిల్లా యంత్రాంగం సమన్వయంతో 3,268 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తారు.


**డిప్యూటేషన్ సిబ్బంది – శ్రీవారి సేవకులు:**

500 మంది టీటీడీ డిప్యూటేషన్ ఉద్యోగులు, 2500 మంది శ్రీవారి సేవకులు, భక్తులకు సౌకర్యవంతంగా సేవలు అందిస్తారు.

**ఎస్వీబీసీ:** శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు వీక్షించేందుకు వీలుగా హెచ్‌డి క్యాలిటీతో ప్రత్యక్ష ప్రసారం అందిస్తారు

# భూసేకరణ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

తిరుపతి(మనం న్యూస్): 31 మార్చి తిరుపతి జిల్లా ; జాతీయ రహదారులు పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-1,2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, రైల్వే ప్రాజెక్టు అధికారి జె ఈ ప్రభాకర్, సదరన్ రైల్వే ఈ ఈ శేఖర్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, , రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు.

ఎయిర్పోర్ట్, ఇస్సేర్, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజి కండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, గీతాంజలి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, చెన్నై నేషనల్ హైవే పి డి రవీంద్రనాథ్, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ ఆధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.